ఒకేదమిజం!

ఆరు గంటలు. తెల్లగా తెల్లవారింది.

వాకు ఈ అరుగు మీద కూర్చుని మొహం కడగటం చిన్నప్పటి నుండీ అలవాటు. ఈ అరుగు స్వయంగా మా నాన్నగారు నా కోసం నే చూస్తూండగా ఒకప్పుడు కట్టించారు. బొమ్మా, బొరుసూ మొదలు పులి జూడం వరకు అన్ని రకాల ఆటలూ ఈ అరుగుమీదనే ఆడుకోవేవాడిని. ఇదే నా పింపోసనం! ఇదే నాకు హంపఱుతికాతల్పం!

మా నాన్న ఇంగ్లీషు వాడి రోజుల్లో చిన్న ఉద్యోగమే చేశారు. అప్పుడు ఆయన జీతం వంద. అన్ని ఖర్చులూ పోను మిగిలిన దానితో ఈ డాబా కట్టించారు. పది సవర్ల బంగారం, పాత్ర సామాన్లు ఏర్పరిచారు. సంపాదించి ఆయనేం కట్టుకు పోయారా? ఇంగ్లీషు వాడితోబాటు ఆయనా పోయారు!

ఇంగ్లీషువాడు దేశం వదిలిపోయాడు. పోతూ పోతూ వాడి భాషను మనకు ఒంటబట్టించి మరీ పోయాడు! మా నాన్న రోజుల్లోక ఈ లోకమే వదిలి పోయాడు! ఇల్లునూ, బంగారాన్నీ, అమ్మనూ నా కొదిలేసి మరీ పోయాడు!

అమే మా అమ్మ.

ఆమె మంచంలోంచి లేవలేదు. పక్ష వాతం. ఓ కాలూ, చెయ్యీ పడిపోయింది. నోరుంది. ఖర్చుకే ఆమె మాటే మాకూ, మా బజారుకూ నిఘంటువు! ఆమె ఇంకో అనుకుంటుకు గానీ నిద్ర లేవదు. ఇంగ్లీషు వాడి రోజుల్లోని మనిషి గదా— వెరీ వంకువల్!

ఆ లోపల వంటింట్లో ఉంది మా ఆవిడ. పేరు చెప్పను. అవసరం లేదు. అమ్మకో ఓ పాతకాలపు క్రిమి వెళ్ళి నాకూ, శుభ్రపరిచేం నాకూ చెప్పినట్లు సుమ్మ!

అంతే—అంతే మా ఆవిడ మహా మొగ్గతి రకం. తొణకదు, బెణకదు. ఎక్కువగా అసలు మాట్లాడదు. పొడవుడి అసలు పరిపడదు. పొడవెత్తిన ఆవులా మొగుడూ తొవ్వుతూంటుంది! 'ఎంత మొగ్గడుమ్మరాలు ఆ సార్వభౌమ్మ!' ఇదీ మా బజారువాళ్ళు మా ఆవిడ కివ్వన సర్టిఫికేట్! అది బి. పి. పేషెంటు వాళ్ళకేం తెలుసు?

ఆ దొడ్లో నీళ్ళు తోడేది మా అమ్మాయి. కడగొట్టుది. ఇద్దరు మగ పిల్లల తరవాత కలిగిన పిల్ల. పేరు కళ్యాణి. ఇంటరు పాసయింది.

'అయినా, పెళ్ళీడులో నదుపేమిటే? ఈ రోజులో ఆడపిల్లల అలోచనలు సమిటల మీదకూ, పొరుగింటి పడుచు వాళ్ళ మీదకూ పోతుంటాయి గానీ, పడుపు ఒంటబట్టవురా. ఈడొచ్చిన ఆడపిల్లను [illegible] చేయడం మంచిదిరా, అల్లీ!

కుమారి మధుమతి రంగ ప్రవేశం

కళాభిరుచి కలగడం అంటే ఆ కళ ఆధారంగా ఆనందోపాసన ద్వారా దైవసాక్షాత్కారానికి బాటలు వేయడమే. ఆ అపూర్వ కళాభావనమే మానవోన్నతికి, తద్వారా కళామయ జగత్ సాక్షాత్కారానికి మార్గం అవుతుంది.

మద్రాసు నగరంలో కూచిపూడి, భరతనాట్య విద్యాలయాన్ని స్థాపించి, ఎందరికో నాట్యవిద్యా ప్రదానం చేసి, ఆ తపస్సులోనే అపూర్వ సంతృప్తిని గడించుకొన్న నాట్యాచార్యుడు శ్రీ ఎమ్. ఎస్. శైనా.

ఆయన గురుత్వంలో నృత్యం అభ్యసించి ఇటీవల వాణీ మహల్‌లో రసజ్ఞుల ముందు రంగప్రవేశం చేసింది కుమారి మధుమతి.

ఈ కార్యక్రమానికి మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ టి. రామప్రసాదరావు అధ్యక్షత వహించారు. ప్రధాన అతిథిగా శ్రీమతి షావుకారు జానకి, అతిథిగా న్యాయమూర్తి శ్రీ సుందరాజన్ పాల్గొన్నారు.

కుమారి మధుమతి నృత్యం చాలా సొంపుగా, ఇంపుగా, చక్కగా ఉందని ప్రముఖులు అభినందించి ఆశీర్వదించారు.

చిరంజీవి మధుమతి శ్రీ ఎస్. కె. మూర్తి కుమార్తె.

శ్రీ శైనా నట్టువనార్‌గా వ్యవహరించారు. శ్రీమతి కె. సూర్యశ్రీ గాత్రం ముచ్చటగా ఉంది.

రంగపూజ, జతిస్వరం, కృష్ణ శబ్దం, తరంగం, శ్రీ అండాళ్ తిల్లాన మొదలయిన కూచిపూడి, భరతనాట్య నృత్యాలను చేసి కుమారి మధుమతి రంగప్రవేశంలోనే మంచి పేరు పొందగలిగింది.

—ఎల్లోరా

గంతకు తగ్గ బొంత అన్నట్లు ఏదో ఒక సంబంధం చూసి పెళ్ళి చెయ్యరా' అనేసింది అమ్మ. ఆ మాట చాలు. ఇహ నే దాన్ని చదివించ దలుచుకో లేదు. కాస్తంత బడ్జెట్టు కలిసి కాస్త ఈ ఏడాది పెళ్ళి చెయ్యాలి.

ఆ లోపల గదిలో గడ్డం గీసుకొనే వాడు మా పెద్దబ్బాయి. పేరు రాకేష్. ఎమ్. కామ్. అయిపోయింది. వాడి మొహం సరిగా కనిపించే లాగుంటే వాణ్ణి గురించి ఎక్కువగా చెప్పక పోదును. ఎర్రటివాడే— ఏం లాభం? దుబ్బులా జుట్టు పెంచాడు. చెంపలు పెంచాడు. మీసాలు పెంచాడు. ఒక్క గడ్డం మాత్రం గీసుకుంటాడు. గీసి గీసి ఆ గడ్డం కాస్తా బాగా సలుపెక్కి హనుమంతుడి మోర ననుకరిస్తూంది! వాణ్ణి బజారులో పది మందిలో ఉన్నప్పుడు నేనే గుర్తు పట్టలేను! గుర్తులున్నాయి లెండి! కుడిభుజం మీద మధ్యగా ఓ పుట్టుమచ్చా, ఎడం మోకాలు వెనక మొన్నీ మధ్య కుక్క పీకిన గాట్లూ! మా పేటలో ఉన్న యువజన మంతా మా వాణ్ణి హీరోలా చూస్తారు. వాణ్ణే అనుకరిస్తారు.

ఆ ఆరుబయట మంచం మీద కూర్చుని బూట్‌పాలిష్ కొడుతున్న వాడు మా రెండో వాడు రాజు. బి. ఎ. రెండో ఏడు. కాలేజీలు మూయించాలన్నా, ఆఫీసులు ఖాళీ చేయించాలన్నా మా వాణ్ణే కన్పట్టు చేస్తే అవేం పెద్ద కష్టమైన పనులు కావులే! నిజంగా వాడి పేరు చెపితే, వాడి పరిజనాన్ని చూస్తే రైళ్ళాగి పోతాయి. బస్సులు నిలుకుస్తోతాయి! కాలేజీల్లో పాఠాలూ, పరీక్షలూ వీడిలాంటి వాళ్ళ ఇష్టాయిష్టాల మీదే జరుగుతుంటాయనేది జనవాక్యం!

వీడి వాలకం చూస్తే ఎప్పుడో ఒకప్పుడు రవీమని చాలా గొప్పవాడై పోతాడని నాకు పెద్ద అనుమానం! వీడు మాంచి రీజనింగ్ టాలెంటెడ్ ఫేలో! పెద్ద ఆఫీసరు కాకపోయినా, కాస్తంత చిన్న రాజకీయనాయకుడైనా అయిపోతాడు. అప్పటికైనా మా బడ్జెటు కొంతేమిటి బాగా మెరుగౌతుందంటుంది వాళ్ళ అమ్మ! వీడు ఈ ఊరు కేమిటి ఈ దేశానికే ఓ ఎసెట్! ఇది ప్రజాస్వామ్యం! ఇలాంటి వాళ్ళదే పైచేయి!

అబ్బో! అప్పుడే ఏడైంది. ఇంకా అరగంట లోపల స్నానం, పూజ, కాఫీ పూర్తి చేసుకుని మార్కెట్టు కెళ్ళి రావాలి. ఆ తరవాత స్వామిగారింట్లో వాళ్ళబ్బాయికి ట్యూషను చెప్పాలి.

• • •

పదకొండు గంటలు దాటింది.

కాకేం ఘస్తుంది! కోపం కాదు. నా ఒడిజినాలిటీయే అంత. సైకిలు విలువ నాకు తెలిసినట్లు మరెవరికీ తెలియదని నే ననను. దానికీ, నాకూ ఎన్నో జన్మల సంబంధం అనుకుంటాను. విడదీయలేని అనుబంధం ఇప్పు డుంది. అది తిరుగుతూ ఉంది. నేనూ తిరుగుతూనే ఉన్నాను. తిరిగేది తిరిగి తిరిగి ఎప్పుడో ఒకప్పుడు తప్పక ఆగుతుందంటారు. నేనూ అంతేనేమో?

ఓవరుబ్రిడ్జి దగ్గర ఓ చుట్టం (పొరుగూరి వాడు లెండి!) కనిపించాడు. వాణ్ణి మా ఇంటికి తీసుకుపోవటం కుదరని పని. మా కుటుంబ అసెంబ్లీతోనే సతమతమై ఘస్తూంటే ఈ గౌరవ సభ్యుణ్ణి ఆప్యాయించే తాహతు మా బడ్జెట్టు కెక్కడిది? ఆ చుట్టాన్ని ఓ కాఫీ ఇప్పించి మరీ వదిలించుకోవలసి వచ్చింది!

లేకపోతే ఈ గుంటూరు పట్నంలో హాస్పిటలుకూ, రిజిస్ట్రార్ ఆఫీసుకూ, ఉత్సవాలకూ, ఊరేగింపులూ, ఉపన్యాసాలూ వగైరా వగైరాలకూ వచ్చే వాళ్ళను చుట్టాలూ, స్నేహితులంటూ పలకరించామా ఇహ వారి ప్రోగ్రామ్ అయిపోయిందాకా, నా లాంటి వాళ్ళు ఆరిపోయిందాకా వదలరు! తిష్టేసుకు వంటింట్లోనే కూర్చుంటారు!

చుట్టాన్నొదిలించుకొని, స్వామిగారింట్లో ట్యూషను పూర్తి చేసుకొని ఇంటిదోవ పట్టేటప్పటికి పన్నెండు దాటింది.

ఎండ చాలా ఎక్కువగా ఉంది. మాడ్చేస్తూంది. చెమట బట్టతల మీద మొదలై, నొసట కొంచెం పెద్దదై ముక్కుమీద నుంచి, కళ్ళద్దాల పందుల్లోంచి బొటుకు బొటుకు మంటూ కారి లాల్చీ, పైచేసుకున్న ఉత్తరీయాన్నీ తడిపేస్తూంది. మండే ఎండకు ఒళ్ళు మంటలు పుడుతూంది.

ఆంధ్రలో వర్షాకాలంలో వర్షాలు కురవ్వు. వార్తుతో వచ్చే వరదలు ఇక్కడ దాకా రావు. చల్లదనం ఏ కోశానా లేకుండా బరితెగించివట్లు ఎండ మంట లేస్తుంటే రక్తం ఉడుకెత్త కేం ఘస్తుంది? అందుకేనేమో 'ఆంధ్రులది ఉడుకురక్తం' అన్నా రెవరో! నిజమేనేమో?

కాళ్ళకు చెప్పులున్నా, రోడ్డుపై పారే తారు మడమలకుతుక్కుంటూంది. పోనీ ఫుట్‌పాత్‌మీద నడుద్దామంటే దానిమీద ఎక్కడా పనికిరాక పారేసిన తుక్కూ, గాజుపెంకులూ, తిని పారేసిన విస్తళ్ళూ. వాటి చుట్టూ గొడ్లూ, ఊరకుక్కలు.

'నడవలేక పోతున్నారు. ఓ సైకిలు సంపాదించకూడదా, పంతులు గారూ!' ఎదురింటి స్కీడరు సాంబయ్య ఎంతో ఆప్యాయత ఒలకబోస్తూ పలకరించి ఓ చిరు మందహాసం విసిరి రిక్షా ఎక్కుతూంటే ఒళ్ళు మరీ మండింది.

'సైకిలు ఎక్కడమే నేతకాదు, కొనుక్కొని ఏం చేసుకోను?' అంటుండగానే రిక్షా కదిలిపోయింది! అయినా వీడి ఉద్దేశ్యం ఏమిటి? నేను సైకిలు కొంటే వీడికేం? కొనకుంటే వీడికేం? వెధవ సిగుభూతి, వీడూను. ఆ నేమో పెద్ద కలవాడై ఖర్చు పెడుతున్నట్లూ, నే నేమో లేనివాడిననే హీనభావం!

నేను లేనివాణ్ణా? నాకూ ఇల్లుంది. అమ్మ ఉంది! ఆవిధవుంది. ముగ్గురు పిల్లలున్నారు. ఎంత లేదన్నా నాలుగు వేల అప్పుంది! వాడికేం—పిల్లా, జెల్లా? వాడి జుట్టు వీడికీ, వీడి జుట్టు వాడికీ పట్టింది.

వారణాసి రామమూర్తి

ఓ ఆట ఆడించటం, వాణ్ణీ, వీణ్ణీ కోర్కెక్కించి, చెవులు మెలేసి డబ్బు గుంజటం. వాళ్ళు ఆరిపోయుండాలా నాయిదాలూ, సమస్యా, సాక్ష్యాలూ! ఛీ ఛీ! ఏం బ్రతుకులు? ఏం పెద్ద మనుషులు?

• • •

'అబ్బా! మోకాలు అరిగిపోయింది. వెధవ మంచం. ఎవర్రా ఇంట్లో?. . . ఎవరేశార్రా బాబూ, ఈ మంచం? దోవ కడ్డంగా?. . .' మోకాలు పగిలి గాయమైంది.

'నల్లలు న్నాయం టే ఎండలో వేశాను, నాన్నా' అంటూ కల్యాణి తెచ్చి ఇచ్చిన చెంబెడు నీళ్ళతో మొహం,కాళ్ళూ చేతులూ కడుక్కున్నాను.

'ఏమే! అన్నం వడ్డించు. . . అమ్మాయ్, ఆ పొడుడబ్బాయో, పీఖూదో ఇటు తగలేయ్! ఈ గాయానికి కాస్త అద్దాలి! వెధవ మంచాలూ, వెధవ నల్లలూ, వెధవ కొంపలూ! నా ప్రాణం తీస్తున్నాయి!'

అన్నం ముందు కూర్చున్నానే గాని సరిగా కూర్చోలేక పోతున్నాను. ఓ మూల మోకాలునొప్పి, మంట. ఎండకు తావటావ ఒళ్ళంతా చెమటలు, కంపరం. విస్తట్లో వేసినవి చూస్తే నిజంగానే నఖశిఖపర్యంతం మండింది—ఆవకాయ, చారు!

'ఈ రోజు మరీ ఆయాసంగా ఉంటే ఏమీ చేయలేక పోయానండి! దానికేమో వంట చేతకాదాయె. ఏం చావనూ?' అని ఆయాసంతో మూలిగే శ్రీమతిని చూస్తే ఒంటిమీది చర్మం ఒలిచి అరిచేతుల్లో పెట్టినంతగా ఒళ్ళు మండింది.

'ఛ ఛ! ఏం తిండి? వెధవ కొంప! వెధవ మనుషులూ! అబ్బ! మోకాలు నొప్పి. . . మంట! వెధవ. . . మంచం! వె. . . వల్లలూ! ఎండ!'

భోజనం ముగించి చాపమీద నడుం వాల్చబోతుంటే 'అన్నా. . . వెధవనే! . . .' అని అమ్మ మొదలెట్టింది దీర్ఘాలు. 'ఏమిటే?' అన్నాను కళ్ళు మూసుకుని నిద్ర నాస్వాదిస్తున్న నేను.

'వెధవ కొంప, వెధవ మనుషులంటూ సూటీ పోటీ మాట లనకపోతే ఆ అనేదేదో సూటిగా అనరాదూ—'నా వల్ల కాదూ. నీ దోవ నీవు చూసుకో'మని! నన్ను నీ పాలిట పడేసి పోయిగా ఆయన పోయారు! రాజాలా పోయారు! నిక్షేపంలా పోయారు! నన్ను వెధవను చేసి మరీ పోయారు!' అమ్మ తన గతాన్నీ, తమ జాతకాల్లోని గతుకుల్నీ దండకంలా దీర్ఘాలతో చదివేస్తుంటే కంటిపై కొస్తున్న నిద్ర కాస్తా ఎగిరి ఎటో పాయింది.

'అమ్మా! నిన్నేం అనలేదే. ఎండ మాడ్చేస్తూంది. 'వెధవెండ!' అన్నాను. మంచం కొట్టుకొని మోకాలు పగిలింది . . . మంచాన్నీ, నల్లల్నీ తిట్టాను! అన్నాన్ని తిట్టాను! ఆవకాయను తిట్టాను! '

'తిడతావురా, తిడతావు! నేను మంచాన పడి నడవటానికి కాలూ,తినటానికి చెయ్యూ స్వాధీనంలో లేక నానా అవస్థలూ పడుతూ చావలేక బ్రతుకుతూ ఛస్తూంటే నీ సూటీ పోటీలూ, పిల్లల చిదరింపులూ! ఛ ఛ! నా దేరా తప్పు! ఇదిగో, అబ్బాయ్! నీకూ నాకూ పడనప్పుడు ఎందుకీ ముసుగులో గుద్దులాట? నీవు పోషించలేని అనుబంధుడి నైనప్పుడు నన్ను మా తమ్ముడి దగ్గరకు పంపించేయ్! అక్కడే ఉంటాను. అక్కడే ఛస్తాను!' అమ్మ ఏడుపు మొదలెట్టింది.

అమ్మ ఏడుపూ, అవిడగారి మూలుగుడూ, అమ్మాయి నిండి విసిరే తిరగలి ఛప్పుడూ నిద్రను పాడు చేయటమే కాక పిచ్చెక్కిస్తున్నాయి.

• • •

మూడు గంటలైంది.

'పోస్ట్!' ఓ కార్డూ, ఓ కవరూ ఇచ్చాడు పోస్ట్‌మన్. 'ఇది ఫస్టు బాచీ డెలివరీ, పంతులుగారూ! రైలు లేటు. ఎక్కడో పట్టాలు తొలగించబడ్డవట. రేపట్నుంచి పొద్దుకూడా రాదు. ఈ రాత్రి నుంచి బస్సులూ, రైళ్ళూ, రేపట్నుంచి దుకాణాలూ, కాలేజీలూ అన్నీ బంద్! రాష్ట్ర. అంతటా బంద్! బ్రైక్! . . . వస్తానండి!' ఓ చెంబు మంచినీళ్ళు తాగి మరీ వెళ్ళాడు పోస్ట్‌మన్.

కార్డు నాకూ, కవరు రాకేష్‌కూ వచ్చింది.

'ఇది చేరిన వారంలోగా అసలు ఫాయిదాలు కట్టకపోతే తాకట్టు షరతుల ప్రకారం కోర్టులో ఇల్లు స్వాధీనానికి దావా చేయవలసి ఉంటుం'దని కార్డులో ఉన్న అక్షరాల సారాంశం. ట్యూషన్సు మీద వచ్చే రెండు వందలూ తిండికి చాలటం లేదు. నాన్నగారిచ్చి పోయిన బంగారం, కాస్తో కూస్తో డబ్బు అంతా పిల్లల చదువులకూ, అమ్మా ఆవిడగార్ల మందులకూ మాకులకూ ఏ నాడో హరించుకుపోయింది! ఇక మిగిలింది ఇల్లు! దానిపై మూడు వేలకు తాకట్టు! చేసిన అప్పు లలాగే ఉండటం లేదు. వడ్డీలు పెరుగుతున్నాయి. పెరిగి పెరిగి అవళ్ళను మొసళ్ళలా మింగేస్తున్నాయి!. . . పిల్లలు చేతికి అంది వస్తున్నారు. ఎక్కడో అక్కడ కాస్త వాళ్ళకు ఉద్యోగాలైతే అన్నీ సర్దుబాటు చేసుకోవచ్చు. అన్ని బాకీలూ చకచక తీర్చేసి పోయిగా కాలం వెళ్ళబుచ్చవచ్చు.

భవిష్యత్తు పై ఎంతో ఆశ! దాని కెన్నో ప్రణాళికలు. ఉన్నంతలో భవిష్యత్తు నూహించుకుంటూ, రంగు రంగుల చిత్రాల్ని మనస్సులో చిత్రించుకుంటూ, 'చేదు' లాంటి వస్తుతాన్ని కలల భ్రమలతో, భ్రమల మాటులో మాత్రలా మింగి రోజులు దొర్లించటం కన్నా చేయగలిగింది ఏమీ లేదు. ఇది 'మిడిల్ క్లాస్. . . ఐ మీన్ సెకండ్ క్లాస్ ఫార్ములా!'

పెద్దవాడికి ఉద్యోగాన్వేషణా, రెండోవాడికి చదువూ, పిల్లలకు పెళ్ళీ,ఆవిడకూ అమ్మకూ మందులూ! ట్యూషన్సుపై వచ్చేది రెండు వందలు. అన్నీ అందులోనే! ఎలా? దేనికీ మినహాయింపులు లేవు. ఏవి ముఖ్యం, ఏవి కావో తెలియటం లేదు. ఎలా సర్దుకోవటం?

రాత్రింబగళ్ళు ఆలోచించి ఆలోచించి అంతు తేలని సమస్యలతో పతమత మౌతున్నాను. నెత్తిమీదున్న ఆ నాలుగు పీచులూ పోయి, కళ్ళకు మొద్దద్దాలొచ్చినా కాళ్ళలో సత్తువ లేకున్నా విసుగూ, విరామం లేకుండా గానుగెద్దులా, గడియారంలోని ముళ్ళలా, కసాయి వాడి చుట్టూ తిరిగే మేకలా తిరగక తప్పటం లేదు.

తిరిగే బాటు మారటం లేదు. బాటంతా మేట వేసి నట్లుంది. భవిష్యత్తును ఉజ్జ్వల కాంతిపుంజంలా ఊహించుకోవడం, హుషారు తెచ్చుకోవడం, తిరగడం. అంతే.

• • •

ట్యూషన్సు చెప్పుకొని ఇల్లు చేరేటప్పటికి రాత్రి ఎనిమిదయింది . . . మోకాలు బాగా నొప్పి చేసింది. గాయం నుంచి ఇంకా చెమ్మ వస్తూ ధోవతికి అతుక్కుంటూంది. నడవటానికి మరీ బాధగా ఉంది.

ఇలాగే దెబ్బ తగిలి ఇంతై అంతై చివరకు కాలు తీసేసిన కేసులు కొన్ని లేకపోలేదు. ఈ నొప్పి ఇలాగే బాగా

ఎక్కువై, మరింత పుండై ఇంకా ఇంకా ఏమైనా అయితే?...ఇంకేమైనా ఉందా?. . . అమ్మలాగ నేనూ మంచాన పడితే? ఒళ్ళు చెమట పడుతూంది. ఊపిరాడటం లేదు. వరండాలో వేసి ఉన్న చాపపై పడుకున్నాను.

'మధ్యాహ్నం కవలొచ్చింది, నాన్నా. వైజాగ్ నుంచి మా ఎసోసియేషన్ వాళ్ళు రాకారు. వాళ్ళంతా వచ్చే అది వారం బాంబేకు బయలుదేరుతున్నారట. 'నిరుద్యోగ సంఘాలు, వారి సమస్యల' మీద అఖిల భారత స్థాయిలో సమావేశాలు అక్కడ ఏర్పాటు చేస్తున్నారట. రాష్ట్ర స్థాయీ సంఘానికి నన్ను సెక్రటరీగా ఎన్నుకున్నారట. ఇదికలిసొచ్చిన అవకాశం. దీన్ని జార విడుచుకోవటానికి వీల్లేదు. నాకు మంచి 'ప్రాస్పెక్టివ్ స్టేజీ' వచ్చేసింది, నాన్నా!' రాకేష్ పక్కలో కూర్చుని లాలనగా చెపుతూంటే మోకాలి నొప్పి కేడవాలో, వాడు చెప్పిన దాని కేడవాలో అర్థం కాలేదు.

నిజానికి వీడే ఒక నిరుద్యోగి—వీడికి రాష్ట్రస్థాయిలో ఓ గౌరవ స్థానం, కేంద్ర స్థాయిలో సభలూ. అవీ బొంబాయిలో. ఎక్కడ ఆంధ్రా? ఎక్కడ బొంబాయి? దూరం రూపాయిల్లోనే ఉంది. 'మరి ఛార్జీలూ అవీ రాష్ట్రం భరిస్తుందా? లేక కేంద్రం భరిస్తుందా?'

'మాది స్వచ్ఛంద సేవాసంఘం, నాన్నా! మీరు గనక ఒక వెయ్యి రూపాయిలిస్తే. . . ఊరికే వద్దు! నాకు అస్తిలో వచ్చే భాగం పూర్తి పరిష్కారంగా ఇచ్చినా నా ధోవ స్నే పోతాను!' రాకేష్ మాటలు వరండాలో ప్రతిధ్వనించినాయి.

కలికాలం. దీనికి కలరా అయినా రాదు. బ్రతకటానికి దోవతొక్కోవడం చేతగాక, ఏ పనికీ పనికిరాక బలాదూరుగా తిరిగే బడుద్ధాయిలాటి సంఘం! అదీ ఒక సంఘం, దానికీ ఓ ప్రణాళిక! ఎందుకూ ఎమ్. కామ్. చదివాడు? ఎమ్. కామ్! బ్రతుకు వేర్పులేని చదువులు! ఛ! తగలెయ్యనా?

'సంఘాలూ, సభలూ అంటూ తిరిగితే నే నొప్పుకోను. ఆస్తులూ, భాగాలూ అంటూ ఆశ పెట్టుకోకు. పంపకాలు మొదలెడితే నిలువ నీడకూడా కరువౌతుంది. ఆ వెయ్యి రూపాయిలుంటే పోయిగా ఉల్లిపాయ మొదలు ఊరగాయ వరకు వ్యాపారం చెయ్యచ్చు. బ్రహ్మాని తిమ్మనీ, తిమ్మని బ్రహ్మనీ చెయ్యచ్చు! బుద్ధిగా ఏదైనా పనీ పాటా వేర్చుకో. బాగుపడతావు. నీ కెటూ ఉద్యోగం గీత లేనట్లుంది!' నా ఘాటలు వాడికి బాగా కోపం తెప్పించినట్లుంది. రుసరుసలాడుతూ వాళ్ళ బామ్మ గదిలోకి వెళ్ళాడు సపోర్టు కోసం!

లైటు వేసే ఉంది. చీకటి అనిపిస్తూంది. గాలి వస్తూనే ఉంది. చెమట పోస్తూంది.

'నాన్నా!' అంటూ రాజు వచ్చాడు. 'ఈ రాత్రి పన్నెండింటి నుంచి 'బంద్' మొదలెడుతున్నాం, నాన్నా! బస్సులు, రైళ్ళతో మొదలెట్టి రేపు ఉదయాని కల్లా కాలేజీలూ, కోర్టులూ, హోటళ్ళు అన్నీ 'బంద్' చేయిస్తాం! తమ అండదండలు కావాలి, నాన్నా. . .!'

'దేనికిరా ఈ బంద్‌లు?'

'పరీక్షల విధానం మారాలి. సిలబస్‌తో పనిలేదు. ఎప్పు డేది అవసరమో అది చెప్పాలి. పాఠశాల అనే కటకటాల మధ్య, తల్లితండ్రులూ, పెద్దలనే సంకెళ్ళతో భావిపౌరుల్ని బంధించరాదు. స్వేచ్ఛా ప్రపంచంలో విశ్వమానవత, సర్వజనీనత, జనతా సమతా భావాలను ప్రత్యక్షంగా, ప్రాక్టికల్‌గా విశాల ప్రపంచాన్నే పాఠశాలగా బోధన జరగాలి. ఈ లక్ష్య సాధనే మా ధ్యేయం! బంద్‌తో మొదలైన ఈ ఉద్యమం ప్రైవేట్‌గా తీవ్రరూపం దాలుస్తుంది. ఇది రాజకీయపు తెరల్లోకి పోని 'ప్యూర్' ఉద్యమం!' ఇహ ఈ దెబ్బతో మా తడాఖా ఎంతో బుజువు చేస్తాం! పెద్దల్నొప్పిస్తాం...!' తెగవా గేస్తున్నాడు రాజు.

వీడికేమైనా పిచ్చెక్కిందా? రాష్ట్రం కోసం ప్రైవేట్. ఉక్కుఫాక్టరీ కోసం బంద్. కంట్రోల్ వస్తువుల కోసం ప్రైవేట్! బస్సాపు కోసం బంద్!. . . రీజనబుల్! మరి వీడు చెప్పే ప్రైవేటుకుల్లో, బంద్‌ల్లో పాల్గొనే వాళ్ళూ, సంపతీ చూసే వాళ్ళూ ఉంటారా?

ఇంగ్లీషు వాణ్ణి అధికారం నుంచి వెళ్ళగొట్టడం కోసం ఆ నాడు మహాత్ములూ, మహాపండితులూ, ఇంకెందరో మహామహులూ ఎన్నో రకాల ప్రైవేటుకులూ, బందులూ చేశారు. అహింస ఆ నాటి వారి విధానం. లాఠీదెబ్బలు తిన్నారు. జైళ్ళకుకూడా వెళ్ళారు. సాధించారు. స్వరాజ్యం తెచ్చారు. అమూల్యమైన స్వతంత్రం తెచ్చారు.

తెచ్చి ఎవరికిచ్చారు? మన కిచ్చారు. మనకిచ్చేసి చక్కా పోయారు. పోతున్నారు. భావితరాల కోసం వారు తమ సుఖాలను, కడకు జీవితాలను సైతం త్యాగప్రాయంగా ఒలి చేశారు. వారు మహాత్ములు. మరి మనం? కోతికి కొబ్బరికాయ దొరికినట్లుంది. ఏమౌతున్నామో, ఎటు పోతున్నామోకూడా తెలియడం లేదు.

'మేమూ ప్రాణా తొడ్డుతాం! ఆఖరి రక్తబిందువు రాల్చైనా మా కోర్కెలు సాధిస్తాం!. . .' అంటూ చేతులు తిప్పుతూ ఉపన్యాసంలా నాగేస్తున్నాడు రాజు.

'జైల్లో వేస్తారా! పిచ్చెక్కిందని పిచ్చి కుక్కల్ని కాల్చినట్లు కాల్చి పారేస్తారు. పాతేస్తారు! వెర్రి వేషాలేయకు! చదవేస్తే ఉన్న మతి పోయినట్లుంది! చదివిన చదువు చాలు. ఇక నోర్మూసుకుని ఇంట్లో పడుండు. బుద్ధి కుదిరితే 'బజ్జీ' అయ్యుకోనైనా బ్రతకవచ్చు!'

ఆనాడు స్వరాజ్యం కోసం పోరాటాలూ, బంద్‌లూ, ప్రైవేట్‌లూ చేశారనీ, త్యాగా లెన్నో చేశారనీ, ఎందరో గొప్పవారయారనీ వీడు పుస్తకాల్లో చదివి ఉంటాడు! ఈ నాడు తనూ అలాటివే చేసి ఓ నాలుగు లాఠీ దెబ్బలూ, ఒక నెల, రెండెల్లు జైలూ అనుభవించి మాంచి హాయకుడై పోదామనే కీర్తి కండూతి వీడి నరనరాల్లో పాకినట్లుంది! ఇలాటి వాళ్ళ వల్లనే దేశానికి అవమానం!! ప్రమాదం. రాజుకు కోపం బాగా వచ్చేసినట్లుంది. 'నా ఇష్టం నా'దంటూ బజారు అరుగెక్కి కూర్చున్నాడు. పెద్ద వాడికేమో నిరుద్యోగ సభలు! వీడేమో ఇట్లా. ఇదంతా నా ఖర్మ!

* * *

'ఏమండీ! పదౌతూంది. భోజనానికి లేవండి!' ఆవిడగారి పిలుపుతో ఆలోచనలకు ఆటంకం ఏర్పడింది! నొప్పెడుతున్న మోకాలును సరిచేసుకుంటూ లేచి కుంటుకుంటూ వంటింట్లోకి దారి తీశాను.

'రాకేష్, రాజూ, కళ్యాణీ! అన్నాలకు రండి!'

'కొడుకులు జైళ్ళాయింపు సమ్మె మొదలెట్టారే! కాస్సేపాగితే నిన్నూ నన్నూ ఘెరావోకూడా చేసే లాగున్నారు! ఒకడికి నిరుద్యోగ సభలూ, మరొకడికి బంద్‌లూ, ప్రైవేటులూ! వీళ్ళు నిరాహార దీక్షలైనా కొన్నాళ్ళపాటు చేస్తే కొంతవరకు దేశంలో ఆహార సమస్యలైనా తీరతాయి! అది వీళ్ళకు చేతనైతే ఏనాడో మనం

మనుషులకు మాత్రమే ఫోటో—హేమావతి (మద్రాసు-14)

కొంతైనా బాగుపడేవాళ్ళం! ఏం లాభం లేదు. వీళ్ళకు పిచ్చెక్కింది!'

'అవునా! నాళ్ళేం చెప్పినా, చేస్తూ నున్నా నీకు నచ్చదు. నీ కేమో తోచదు. నీ వెటూ ఈ సంసారం బరువు మోయ లేవు. చేతగానివాడిని చేతగాన్ను నడుంను. నాళ్ళనైనా హాయిగా, స్వేచ్ఛగా నాళ్ళకు నచ్చినట్లు బ్రతకనీ. నా లాగ కాలూ, చెయ్యీ లేని అవిటి వాళ్ళలా నీ చేత చివాట్లు తింటూ ఎట్లా బ్రతుకు తారా?. . .' అంటూ అమ్మ గదిలోంచి శాపనార్థాలు పెడుతూ, 'మీకేం నాయనలూ! మీ ఇష్టం వచ్చినట్లు వెళ్ళండి! నిర్క్షేపం లాంటి నాళ్ళు మీరు మీ కేం? ఎక్కడైనా బ్రతగ్గలరు! ఎట్లా గైదా బ్రతుకుతారు! పొండి! మీరైనా బాగుపడండి. . .!' అంటూ ఇద్దరు మనమళ్ళనూ ఉసి గొల్పుతూంది.

'అన్నయ్య లిద్దరూ ఎక్కడికో వెళు తున్నా రమ్మా!' కల్యాణి అంటూంది. అన్నం సహించటం లేదు. కాలు నొప్పి, కడుపులో బాధ! బయట అరుగు పైకి చేరేటప్పటికి బాధ గుండెల్లో చేరింది. మెడడు మొద్దు బారిపోతూంది! ఏదో బాధ! మైకం అలుముకుంటూంది! ఎక్కడినుంచో కాంతిరేఖలు బయలుదేరి నాయి.

అన్నిటా కాంతి. వెయ్యి సూర్యుల కాంతి. ఆ వెలుగు వెలుగు కాదు; భూమికీ ఆకాశానికీ ఏకధాటిగా పాకుతున్న మంటలు, మంటల వెలుగులు!

ఎక్కడో తుపాకులు పేలుతున్నాయి. జనం కేకలు, ఆర్తనాదాలు. అన్నీ విని పిస్తున్నాయి. అందరూ కనిపిస్తున్నారు. బస్సులు, రైళ్ళు, ఇళ్ళు—అన్నీ బగ్గున మండుతున్నాయి.

పోలీసులు తుపాకులు కాలుస్తున్నారు. గాయాలతో పడిపోతున్న రెండర్లో, ఉన్న వాళ్ళు గొడవ చేస్తున్నారు. రాళ్ళు విసురు తున్నారు. కేక లేస్తున్నారు. అందరూ రాకేషుల్లా, రాజుల్లా కనిపిస్తున్నారు.

జనం. ఒకటే జనం. వందలు, వేలు. లక్షలు, కేకలు. గోల. అరుపులు. ఆర్త నాదాలు. హాడావుడిగా అటూ ఇటూ పరు గెడు తున్నారు. ఆవిణ్ణా, అమ్మనూ, నన్నూ నలగదొక్కేస్తున్నారు! పిల్లదాన్ని ఎవరో చెయ్యిబట్టుకునిలాక్కుపోతున్నారు. నే. . . నే. . . నే నేం. . . చెయ్యాలి? కసి!. . . భయం!. . . ఆయాసం! బాధ!. . . అమ్మా. . .!!! గాలి నుడే స్తూంది. ఆ పెనుగాలిలో నే నేమిటో అయిపోతున్నాను.

• • •

ఇద్దరు వల్లటివాళ్ళు, దుస్సోతు తునాం వాళ్ళు. వేలో వాళ్ళున్న వాళ్ళు

వరవీణాన్ముదుపాణి

ఫొటో—ఎస్. ఎస్. రావు (మద్రాసు నేపథ్య)

దగ్గరకు వచ్చారు. వేలో ఎక్కా నట్టు కున్నాను. వీళ్ళను ఎక్కడో చూశాను. ఇట్లాగే ఎందర్నో నట్టుకున్నారు. . . నన్ను వాళ్ళా? నే నేం వ్యాపారం చేయ లేదే!

నే నేం చెప్పినా, అడిగినా వినేట్టు లేరు! మాట్లాడకుండా వేలో ఎక్కా పుచ్చుకొని లాక్కెళుతున్నారు. నా ఇల్లు నా వాళ్ళను వదిలి పోవటానికి మనస్సు ఒప్పుకోవటం లేదు. నా వాళ్ళ దగ్గరే ఉండాలని ఉంది. వీడుస్తున్నాను.

నీడ్చినా వదిలేట్టు లేరు ఈ నల్లటి వాళ్ళు. వీళ్ళు నన్ను ఆకాశం కేసి ఈడ్చుకు పోతున్నారు.

'ఆగండి! మీరు వీణ్ణి తీసుకెళ్ళ టానికి విశ్వదు. వీడు మా వాడు. మా లోకం తీసుకెళ్ళకు! ఎవరో ఇద్దరు ఎర్రటివాళ్ళు, పొట్టి వాళ్ళు, నల్లటివాళ్ళు, వేలితో పంచాయతీ వాళ్ళు ఎదురుగా నచ్చి నల్లటివాళ్ళ వేళుల్లో గంజాకుంటున్న నన్ను వాళ్ళు తీసుకున్నారు.

వీళ్ళనూ ఎక్కడో చూశాను! ఆ. . . టూక్సువాళ్ళు. ఇంటూరు బాబూ, నా ఇనకం నెలకు రెండు వందలు!

'ఛ! వొళ్ళుయ్!'

వీడు మా వాడంటే మా వాడని నన్ను వేలో ఎక్కా పట్టుకున్నట్లు లాగు తున్నారు. అటు లాగ, ఇటు లాగ పొట్టా పంచే లేక పేలడంతున్న నన్ను అప్పటాల పిండిలాగ పొగుతూన్నారు.

'వీడు ప్రైవేటుకుల్వా, సర్వర్నోసులవ్వా చూపించాడు. రోగాలా, నొప్పులంటూ వచ్చాడు. వీడు మీ బోగానికి పోవటానికి పాసిజన్ శీట్! సరుంబాసుంట్సు లేవు!' ఇవి నల్లటివాళ్ళు పొగుపట్టు!

'వీడు ఫ్యూజ్ పేకుండ్కాపు పేకో! వీడికి కాళ్ళు కాయలు ఇట్టిట్టిట్టు

[illegible]

వీడికి తినటానికి తిండీ, కట్టుకొందుకు సరైన గుడ్డా ఉండదు! వీడు ఏ అమా యిత్యాలూ చేసి చావలేడు. ఊరకే పుడతాడు! పుట్టి ఛస్తాడు! వీడు అస్తి కుడు. వీడికి మరో జన్మ లేదు. వీడు సరకం భూమినిబాధే అనుభవించాడు. వీడు మాలో స్వర్గానికే రావాలి.' ఇవి ఎర్రటి వాళ్ళ మాటలు.

ఇరువైపులా అర్గ్యుమెంట్సు సాగు తున్నాయి! ఎవరుచెప్పిందివారికేస్టాండర్డు. ఇరు పక్షాల బలాబలాలు సమానం. కొట్లాడుకున్నా ఏ పక్షం గెల్చుతుందో తెలియదు.

'మధ్యవర్తి తీర్పు నీవు చెప్పు!' ఇరు పక్షాలూ నన్నే అడిగారు. నే నేం చెప్పనూ? 'నా కేం తెలియదు. మీ ఇష్టం.'

కాస్సేపు సమయం మౌనంగా గడిచింది.

'పోనీ, బొమ్మా బొరుసూ వేయండి!'

నా సలహా వాళ్ళకు నచ్చినట్లుంది. 'వీణ్ణి పైకెగరేద్దాం! కాళ్ళు, క్రిందైతే మానవకాపికి! తల్క్రిందైతే మాలోకానికి. సరేనా?' అంటూ నన్ను గుప్పిట్లోకి తీసుకొని పైకెగరేశాడు ఎర్రటివాడు. మళ్ళీ పూందండలవాడు.

పైకి పోతున్నాను. . . కొంత దూరం పైకి పోయి అక్కడినుంచి క్రిందకు పడి పోయి చస్తా ననుకున్నాను. . . కానీ, ఇక్కడ భూమ్యాకర్షణశక్తి లేనట్లుంది. క్రిందకు పడటంలేదు. పైకెగిరి పోతున్నాను. క్రిందనుంచి నల్లటివాళ్ళూ ఎర్రటివాళ్ళూ నా వైపే చూస్తున్నారు! నేను ఇంకా పైకెగిరి పోతున్నాను!

వెళ్ళాను. క్రిందున్న వాళ్ళకు కనిపించ నంత పైకి వెళ్ళాను. అణువంతయానూ. అణువణువుగా నిండాను. ఆకాశమంతా నిండాను. ఎక్కడ చూసినా నేనే. అన్నిటా నేనే. ఈ విశాల దేశమంతటా నేనే. నేను లేని ఖాళీ లేదు. నాని కాని సమస్యలే లేవు!

• • •

రేపటిన తెల్లవారింది ఉదయం ఆరు గంటలు.

ఆ బజారు జనమంతా సీతాపతిగా రింటి ముందున్న అరుగు మీటూ చేరారు.

'పాపం! సీతాపతి మాస్టారు గుండె ఆగి పోయారు! (హార్టు ఫెయిల్)!'

వాకిట్లో అరుగు మీదుంది 'శవం! ఒక వాడో ఇనుప కోసమే కట్టించ కున్నాడట ఆ అరుగు!' 'పాపం! బ్రతి ఉన్నదాకా సుఖపడనేలేదు! చచ్చినా సుఖం లేదు!' అంతా దేవా ఒక రకంగా తమ సానుభూతిని వ్యక్తం చేశారు! ■